క్లుప్తంగా

లేపాక్షి కాటన్ అండ్ సిల్క్ మేళా ప్రారంభం



తిరుపతి కల్చరల్: ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డీబీఆర్ హాస్పిటల్ రోడ్డులోని డీపీఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన లేపాక్షి కాటన్ అండ్ సిల్క్ మేళాను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి హాజరై లేపాక్షి కాటన్, సిల్క్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుమల లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియం మేనేజర్ బీపీ వెంకటేశం మాట్లాడుతూ ప్రదర్శన జనవరి 12వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు సెలవు దినాలలో కూడా ఉంటుందని తెలిపారు. సి.రవి, ఆర్.సత్యనారాయణ, బాలాజీ, కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీయూ వీసీకి ఘన సన్మానం



వీసీని సన్మానిస్తున్న టైంస్కేల్ ఉద్యోగులు

తిరుపతి సిటీ: ఎస్వీ యూనివర్సిటీ నూతన వీసీగా గురువారం బాధ్యతలు చేపట్టిన వి.శ్రీకాంత్‌రెడ్డిని టైంస్కేల్ ఉద్యోగ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనారోగ్యంతో మరణించిన ఉద్యోగ కుటుంబాలకు రూ.3 లక్షలు, స్వచ్ఛందంగా రిటైరైన ఉద్యోగులకు రూ.5 లక్షలు తక్షణమే చెల్లించాలని వారు విన్నవించారు. టైమ్ స్కేల్ ఉద్యోగ సంఘ నేతలు ఎర్రసాని సుబ్రహ్మణ్యంరెడ్డి, గోపి, ప్రసాద్ రెడ్డి, మధుసూదన్ నాయుడు, ప్రశాంత్ బాబు, దామోదర్ రెడ్డి, వెంకట మోహన, ప్రభాకర్ రెడ్డి, తిరుపాల్‌రెడ్డి ప్రతాపరెడ్డి వెంకటేష్, చంద్రమౌళి రెడ్డి, మధు, రాజశేఖర్ పాల్గొన్నారు.

అప్పగించిన పనులు బాధ్యతగా నిర్వర్తించాలి



జేసీ శుభం బన్సల్‌ను కలిసిన జిల్లా వీఆర్వోల సంఘం నేతలు

తిరుపతి అర్బన్: బాధ్యతగా ఎప్పటికప్పుడు అప్పగించిన పనులు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. వీఆర్వోల సంఘం తిరుపతి డివిజన్ అధ్యక్షుడు చెంగల్రాయులు నేతృత్వంలో వీఆర్వోల సంఘం అసోసియేషన్ నేతలు గురువారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి, దుశ్శాలువాతో సత్కరించారు. సర్వే ట్రైనింగ్ పాసైన 25 మంది గ్రేడ్2 వీఆర్వోల ప్రొబేషన్ డిక్లరేషన్ కోసం వినతిపత్రం సమర్పించారు. వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, సభ్యులు, మాజీ నేతలు హేమంత్, భాస్కర్, హరి, చంద్రబాబు, విజయ్, ముని భాస్కర్, సుమన్, భూపతి పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం



రామచంద్రాపురం: సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుకుందామని ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామిజీ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మరాజుపల్లి సమీపంలోని సురభి గోశాల వద్ద సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. లీలాకృష్ణ, సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మన్మథరావు పాల్గొన్నారు.



● శుభాకాంక్షలు

తిరుమల పెద్ద జీయర్ స్వామి పుట్టినరోజు సందర్భంగా గురువారం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉత్సాహంగా ఆడుదాం.. ఆంధ్రా



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న మోహిత్‌రెడ్డి

పాకాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొని క్రీడా కారులను ఉత్సాహపరిచారు. గురువారం మండలంలోని ఉప్పరపల్లి, గానుగపెంట పంచాయతీలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మోహిత్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా కారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు మునీశ్వర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కపిలేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, నాయకులు లింగయ్య నాయుడు, సురేంద్ర, ఎంపీటీసీలు రాజేంద్ర, సురేష్, సర్పంచ్ గౌరీశంకర్‌రాజు, సురేంద్ర, బుజ్జి, డాక్టర్ శివప్రసాద్, అన్నాబాబు, నాగూర్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా

తిరుపతి ఎడ్యుకేషన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు క్రీడాకారులే కాకుండా స్థానిక ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ డి.హరిత తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఎంపిక చేసిన 29 మైదానాల్లో గురువారం వాలీబాల్ పోటీలను నిర్వహించారు. లీలామహల్ జంక్షన్, కరకంబాడి రోడ్డులోని మైదానాల్లో వాలీబాల్ పోటీలను కమిషనర్ సందర్శించారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని అందిస్తాయని, క్రీడాకారుల ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యేకు సత్కారం



ఎమ్మెల్యే భూమనను సత్కరిస్తున్న జిల్లా రచయితల సంఘ నూతన కమిటీ

తిరుపతి కల్చరల్: తిరుపతి జిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక నూతన కార్యవర్గం ఏర్పాటు సందర్భంగా గురువాం టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డిని పద్మావతిపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సత్కరించారు. తిరుపతి జిల్లా రచయితల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు సాకం నాగరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి గంగాధరప్రసాద్ ఉన్నారు.

చెవిరెడ్డి పాలన చిరస్మరణీయం

● అన్నయ్యను గెలిపించాలంటూ హర్షిత్‌రెడ్డి వేడుకోలు

చంద్రగిరి: నియోజకవర్గ చరిత్రలో ఎమ్మెల్యే చెవిరెడ్డి పాలన చిరస్మరణీయంగా నిలుస్తుందని.. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని ఎన్నటికీ మరువలేమని పల్లెజనం చెబుతున్నారు. చంద్రగిరి మండలం కొటాల పంచాయతీ అనంత గుర్రప్పగారిపల్లి, పాండురంగయ్యగారి పల్లి, కొటాల గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, ఎంపిపి హేమేంద్రకుమార్‌రెడ్డితో కలసి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల జాబితాను లబ్ధిదారులకు అందించిన తర్వాత వచ్చే ఎన్నికల్లో తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

అపూర్వ స్వాగతం

గడపగడపకు వెళ్లిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి ప్రతి ఇంటా అపూర్వ స్వాగతం లభించింది. రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి పనులు చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి బిడ్డ తమ ఇంటి వద్దకు రాగానే కర్పూర హారతులతో సాదర స్వాగతం పలికారు.



రైతుకు జగనన్న సంక్షేమ పథకాల జాబితాను వివరిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

ట్రాక్టర్ ఎక్కి.. పొలం దున్ని..

పాండురంగయ్యగారిపల్లి వద్ద వెళుతున్న క్రమంలో పొలం దున్నుతున్న ఓ రైతు వద్దకు వెళ్లిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి జగనన్న సంక్షేమ పథకాల జాబితాను అందించారు. రైతు ఆనందంతో తన ట్రాక్టర్ ఎక్కాలని కోరడంతో బురదలోకి దిగి ట్రాక్టర్ ఎక్కిన హర్షిత్‌రెడ్డి కొంత దూరం పొలం దున్నాడు. చిల్లకూరి యుగంధర్‌రెడ్డి, తహసీల్దార్ శిరీష, ఎంపీడీఓ బాలాజీ నాయక్, ఈఓపీఆర్డీ శశిరేఖ, అగరాల దేవారెడ్డి, కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ గంగులమ్మ, ఎంపీటీసీ మధు, మురళినాయుడు, మట్టా మధుసూదన్ రెడ్డి, మునికృష్ణ, విరుపాక్షి ప్రసాద్‌రెడ్డి, దాసరయ్యగారి రమేష్ రెడ్డి, మేడసాని ప్రవీణ్, బేబి, వినయ్, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పసల నాగరాజు, సూరి పాల్గొన్నారు.

పాడిపేటలో ఆత్మీయ యాత్ర



పాడిపేటలో పాదయాత్ర చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

● ఆత్మీయతను పంచుతూ.. అభివృద్ధిని వివరిస్తూ చెవిరెడ్డి లక్ష్మి పాదయాత్ర

తిరుపతి రూరల్: పదేళ్లుగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా చంద్రగిరి ప్రజలు ఆదరించారు.. ఆయన కూడా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని హోదాగా కాకుండా బాధ్యతతో పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేశారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ ఆదుకున్నారు. ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ నిలబడ్డారు. తండ్రికి తగ్గ తనయునిగా వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. ప్రజా సేవకై వచ్చిన మోహిత్‌ను మీ బిడ్డగా భావించి ఆశీర్వదించండి.. మీ అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తాడు.. అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం పాడిపేట పంచాయతీలో చేస్తున్న రెండో రోజు గురువారం కూడా కొనసాగింది. ముందుగా గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామంలోని మహిళలు ఆమె వెన్నంటి నడుస్తూ స్వచ్ఛందంగా మోహిత్‌రెడ్డి విజయానికి తమ మద్దతు తెలియజేశారు. చెవిరెడ్డి బిడ్డను తమ కుటుంబ సభ్యునిగా భావించి తప్పకుండా గెలిపిస్తామని పలువురు వృద్ధులు, మహిళలు మంగళ హారతులతో చెప్పడం విశేషం. సర్పంచ్ ధనమునిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుమలయ్య, పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ఏజీపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

● చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి ఘన స్వాగతం

చంద్రగిరి: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం మండల పరిధిలోని కొటాల పంచాయతీ పరిధిలో సాగింది. సర్పంచ్ గంగులమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డితో కలసి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరయ్యారు. పండుగ వాతావరణలో ఆయనకు స్వాగతం పలకడంతోపాటు గజమాలతో సత్కరించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. సీనియర్ నాయకుడు బాబ్జీ నివాసానికి చేరుకుని కాసేపు ముచ్చటించారు. చిల్లకూరి యుగంధర్‌రెడ్డి, అగరాల దేవారెడ్డి, ఎంపీటీసీ మధు, మురళినాయుడు, ఏఎంసీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక నేతలు మునికృష్ణ, మేడసాని ప్రవీణ్‌కుమార్ నాయుడు, వినయ్, మేడసాని బేబి, రిషి తదితరులు పాల్గొన్నారు.



ఏజిపల్లిలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న గ్రామ ప్రజలు

తుడా చైర్మన్‌కు సత్కారం



తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సత్కారం

చంద్రగిరి: గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయం పునర్నిర్మాణానికి టీటీడీ సహకారం అందించడంపై ఆలయ కమిటీ చైర్మన్ యారాశి చంద్రశేఖర్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం చంద్రగిరిలోని ఓ కార్యక్రమానికి హాజరైన తుడా చైర్మన్, టీటీడీ పాలక మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆయన పాలక మండలి సభ్యులతో కలసి దుశ్శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి టీటీడీ నుంచి రూ.2 కోట్ల నిధులను విడుదల చేయడం శుభపరిణామమన్నారు. తుడా చైర్మన్‌కు ఆలయ పాలక మండలి, చంద్రగిరి మండల ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

హోరా హోరీగా వాలీబాల్ పోటీలు



తలపడుతున్న కొడైకెనాల్ మథర్ థెరెసా యూనివర్సిటీ, తిరుపూర్ యూనివర్సిటీ జట్లు

తిరుపతి సిటీ: శ్రీపద్మావతీ మహిళా వర్సిటీలో బుధవారం ప్రారంభమైన సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ మహిళా వాలీబాల్ పోటీలు రెండో రోజు హోరాహోరీగా సాగాయి. ఈ టోర్నమెంట్‌లో సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాల నుంచి 89 యూనివర్సిటీలకు చెందిన మహిళా జట్లు పాల్గొంటున్నాయి. గురువారం జరిగిన లీగ్ మ్యాచ్‌లలో కొడైకెనాల్ మథర్ థెరెసా యూనివర్సిటీ, తిరుపూర్ యూనివర్సిటీ, తుముకూరు వర్సిటీ, కాకతీయ, ఎస్వీయూ జట్లు టోర్నమెంట్‌లో తలపడ్డాయి. ప్రస్తుత క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా వర్సిటీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆరోగ్యశ్రీ ప్రతినిధులతో కేంద్ర మంత్రి ముఖాముఖి

తిరుపతి కల్చరల్: స్విమ్స్‌లోని ఓపీడీ బ్లాక్ పద్మావతి ఆడిటోరియంలో గురువారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఎస్పీ సింగ్ బాగల్ ఆరోగ్య శ్రీ ఎంప్యానల్ హాస్పిటల్ ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. నేషనల్ హెల్త్ అథారిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ రోహిత్ డియో ఝా, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ.కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, డీఎంహెచ్‌వో శ్రీహరి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డీకే బాలాజీ, బయో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జయచంద్రారెడ్డి, ఆరోగ్యశ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీహెచ్ వెంకట దీపక్, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచుకు అన్నగా ఆశీస్సులు



పాకాల: మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీలో సీమంతం జరుపుకుంటున్న ఆడపడుచు చాముండేశ్వరికి తుడా చైర్మన్ చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆశీస్సులు అందజేశారు. గురువారం సీమంతం కార్యక్రమానికి హాజరై మోహిత్‌రెడ్డి వైఎస్ఆర్ సీపీ కార్యకర్త సూరి, చాముండేశ్వరి తల్లిదండ్రులు కాబోతున్న శుభతరుణంలో వారికి అభినందనలు తెలిపారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు సర్పంచ్ గౌరీశంకర్‌రాజు, ఎంపీటీసీ సురేష్, బాబురెడ్డి, మునిరత్నంరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, రమణ పాల్గొన్నారు.

లోకనాథంకు నివాళి

మద్దినాయనపల్లి పంచాయతీ, కోనేబోయని ఇండ్లు గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ ధనమ్మ భర్త, డీలర్ లోకనాథంకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నివాళులర్పించారు. మునీశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేంద్ర, సర్పంచ్ గిరిధర్‌రెడ్డి, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ పరికరాలు అందజేత



సామగ్రిని అందజేస్తున్న వెంకట్‌రెడ్డి

చంద్రగిరి: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి(సీహెచ్‌సీ)లో రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉపయోగపడే ఫిజియోథెరపీ వైద్య పరికరాలను స్థానిక ఎంపీటీసీ మాధవరెడ్డి చొరవతో రిటైర్డ్ హిందీ పండిట్ సి.వెంకటరెడ్డి గురువారం అందజేశారు. ఏరియా ఆసుపత్రిలో ఫిజియోథెరపీ పరికరాల కోసం సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి ఎదురు చూస్తున్న క్రమంలో ఎంపీటీసీ మాధవరెడ్డి విషయం తెలుసుకున్నారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ నాగరాజ నాయుడు, విశ్రాంత హిందీ పండిట్ వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు ఆయన ఫిజియోథెరపీ వైద్య చికిత్సలకు అవసరమైన పరికరాలను కొనుగోలు చేసి గురువారం సూపరింటెండెంట్, ఫిజియోథెరపిస్టుకు అందజేశారు. డాక్టర్ హిమబిందు, హెడ్ నర్స్ కళావతి పాల్గొన్నారు.

సిద్ధ వైద్యానికి ప్రత్యేక స్థానం


తిరుపతి కల్చరల్: దక్షిణ భారతదేశంలో ప్రధానంగా తమిళనాడులో సిద్ధ వైద్యానికి ప్రత్యేక స్థానం ఉందని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ కుమార్ తెలిపారు. స్విమ్స్‌కు అనుబంధంగా ఉన్న భారత ఆయుష్ మంత్రిత్వ శాఖ, ప్రభుత్వ పథకం కింద సిద్ధ క్లినిక్ రీసెర్చ్ యూనిట్ తిరుపతి వారి ఆధ్వర్యంలో గురువారం 6వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సిద్ధా క్లినిక్ తిరుపతి శాఖ ఇన్‌చార్జ్ డాక్టర్ సామ్రాజ్యం, డాక్టర్ మీనాకుమారి, డాక్టర్ ఉషాకళావత్, డాక్టర్ వనజాక్షమ్మ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ కె.మాధవి, డాక్టర్ సుధారాణి, ప్రొఫెసర్ డాక్టర్ సెంథిల్ కుమార్, వేలుమలై, శ్రీదేవి, డాక్టర్ కార్తీక, డాక్టర్ రాజ్యలక్ష్మి, డాక్టర్ కె.అరుణాచలం, అనిల్ పాల్గొన్నారు.

కుప్పంబాదూరు ఉన్నత పాఠశాలలో తనిఖీలు

రామచంద్రాపురం: మండలంలోని కుప్పంబాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్జేడీ వెంకటకృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఐఎఫ్‌బీ ప్యానెల్ బోర్డులు, మరుగుదొడ్లు, ట్యాబ్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు బైజూస్ కంటెంట్ వీక్షించిన వివరాలను యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. డీఈఓ శేఖర్, డీవైఈఓ ఆనందరెడ్డి, ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని రజిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశోధనలను గుర్తించాలి

తిరుపతి కల్చరల్: తాను చేపట్టిన పరిశోధనలకు భారత ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని గణిత శాస్త్ర పరిశోధకుడు సర్వ జగన్నాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తాను కచ్చితమైన పై విలువ 3.4644660942గా నిర్ధారించానని తెలిపారు. దీనిపై ఎస్వీయూ లైబ్రరీలో దీనికి సంబంధించిన 27 సంపుటాలు అందుబాటులో ఉంచామన్నారు.



సూర్యోదయాన

చంద్రుడి వెలుగులు

ఆధ్యాత్మిక క్షేత్రం అయిన తిరుపతి నగరంలో ఉదయం 7 గంటల వరకు చంద్రుడు ప్రకాశిస్తూ కనిపించాడు. ఇది చాలా అరుదుగా కనిపించే దృశ్యం. తిరుమలకు వెళ్లే భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ప్రకృతిలో మార్పుల కారణంగా ఇలాంటివి జరుగుతుంటాయని ఖగోళ శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి